RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి




శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు




ఉద్యోగుల సమస్యలపై మండలిలో
వాడీవేడీ చర్చ

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :04 శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల: రూ.1.00 epaper.manasakshi.in



## సర్కారు చేతికి
# మెట్రో రైలు



- కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- సీఎం రేవంత్‌రెడ్డి, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్ మధ్య చర్చల్లో అంగీకారం
- బ్యాంకుల నుంచి ఆ సంస్థ తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణం బాధ్యత ప్రభుత్వానిదే
- మరో రూ.2 వేల కోట్లు ఈక్విటీ కింద చెల్లించేలా ఒప్పందం

**హైదరాబాద్:,మనసాక్షి:** హైదరాబాద్ మొదటి దశ మెట్రో రైలు ప్రాజెక్టు ప్రభుత్వం చేతిలోకి రానుంది. మెట్రో రైలును కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎల్ అండ్ టీ ఛైర్మన్ సుబ్రమణ్యన్ మధ్య గురువారం జరిగిన చర్చల్లో ఈ మేరకు అంగీకారం కుదిరింది. గత కొన్ని రోజులుగా పలు ప్రత్యామ్నాయాలపై చర్చలు జరగగా... గురువారం జరిగిన చర్చల్లో తుది నిర్ణయానికి వచ్చారు. మెట్రో రైలు కోసం బ్యాంకుల నుంచి ఎల్ అండ్ టీ తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణం బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. మరో రూ.2 వేల కోట్లను ఎల్ అండ్ టీకి ప్రభుత్వం ఈక్విటీ కింద చెల్లించేలా ఒప్పందం కుదిరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణలో ఇది కీలకంగా మారనుంది. ఈ నిర్ణయం అమలుకు తదుపరి కార్యాచరణ ప్రారంభిస్తున్నామని, ఇది పూర్తయితే దేశంలో ఉన్న 23 మెట్రోలలో ప్రైవేటు రంగం చేతిలో ఉన్న ఒకే ఒక మెట్రో కూడా ప్రభుత్వం చేతికొచ్చినట్లు అవుతుందని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

**రెండో దశకు అడ్డంకిగా మారకూడదని...**

వచ్చే మూడేళ్లలో మెట్రో రైలు రెండో దశను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుని... కేంద్రానికి డీపీఆర్ పంపింది. అయితే మొదటి దశ ఎల్ అండ్ టీ చేతిలో ఉన్నందున ఆ సంస్థతో అవగాహనకు రావాలని కేంద్రం సూచించడంతో పాటు పలు అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఒప్పందం చేసుకోవడానికి ఎల్ అండ్ టీ అంగీకరించకపోవడంతో... రెండో దశకు అడ్డంకిగా మారకూడదన్న ఉద్దేశంతో మొదటి దశను ప్రభుత్వమే తీసుకోవాలని నిర్ణయించింది.



## అంగన్‌వాడీలపై ప్రభుత్వం
# దాష్టీకం

- ఇదేనా మహిళలను కోటీశ్వరులను చేయడం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

**ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా..? అని నిలదీశారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుందని అన్నారు.అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కెసిఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీ-చర్లు అని పోస్టును ఉన్నతీకరించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు.**

**హైదరాబాద్: ,మనసాక్షి:**అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రటేరియట్ పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కషంగా వ్యవహరించడాన్ని ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటు- అని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా... గుర్తింపు లేదా..? అని ప్రశ్నించారు. ప్రజా పాలన అని రాక్షస పాలన కొనసాగిస్తారా..? అని నిలదీశారు. ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబురం లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుందని అన్నారు.అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కెసిఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్‌వాడీ టీ-చర్లు అని పోస్టును ఉన్నతీకరించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీ-చర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేదని, కానీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.13,650లకు, మినీ అంగన్ వాడీ టీ-చర్ల వేతనాన్ని రూ.7,800లకు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800 లకు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారని చెప్పారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికలమేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని 18,000లకు పెంచుతామని, ఇపిఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. మాయ మాటలు చెప్పి, 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదని విమర్శించారు. మహాలక్ష్మి పేరిట సిఎం అమలు చేస్తున్న ఉచిత బస్సుల్లోనే జిల్లాల నుంచి సచివాలయం వద్దకు వచ్చి మిమ్మల్ని నిలదీస్తున్నారని, రేవంత్‌రెడ్డి మోసపూరిత వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

## దేశ రక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాం : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ:,మనసాక్షి:** ఉత్తర్ ప్రదేశ్‌లో భారత రక్షణరంగ ఉత్పత్తుల్ని మరింత బలోపేతం చేస్తూ రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. గురువారం ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన సందర్భంగా మాట్లాడిన మోదీ.. భారత సైన్యం స్వయం సమృద్ధి (ఆత్మనిర్భర్) లక్ష్యంతో విదేశీ ఉత్పత్తులపై ఆధారపడటాన్ని తగ్గించాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. 'మన సైన్యం స్వయం సమృద్ధిని సాధించాలని, విదేశీ మూలాలపై ఆధారపడటాన్ని తగ్గించాలని ఆశిస్తోంది. ఈ లక్ష్యానికి, భారతదేశంలో బలమైన రక్షణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాం. ప్రతి ఉత్పత్తి 'మేడ్ ఇన్ ఇండియా'గా ఉండాలని నొక్కి చెబుతున్నాం. దీనికి మద్దతుగా, ఉత్తర్ ప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తోంది. రష్యా సహాయంతో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో రైఫిల్స్ తయారీ త్వరలో ప్రారంభం కానుంది' అని పీఎం మోదీ చెప్పారు. ఉత్తర్ ప్రదేశ్‌లో డిఫెన్స్ కారిడార్ అభివృద్ధి చేస్తున్నామని.. ఇక్కడ బ్రహ్మోస్ మిస్సైళ్లు, ఇతర ఆయుధ వ్యవస్థల తయారీ ఇప్పటికే జరుగుతోందని మోదీ చెప్పారు. ఇందులో భాగంగానే, 'అల్టిమేట్ సోర్సింగ్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని తెలిపారు.




## అల్పపీడన ప్రభావంతో
# మళ్లీ వర్షాలు

- రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక
- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది.

## దేశాభివృద్ధికి జాతీయ రహదారుల
# పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డికాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు







## ముగ్గురు బాలికలపై
# అత్యాచారం

- అల్వాల్ నుంచి యాదగిరిగుట్ట
- పరిచయం లేని యువకులు
- ప్రేమ పేరుతో నయవంచన
- చివరకు ఫోక్సో కింద జైలుకు

అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు.




## బీఆర్ఎస్‌కు
# నూకలు చెల్లాయి

- వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం
- ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

## స్థానిక ఎన్నికలపై
# బిఆర్ఎస్ అప్రమత్తం

- నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్
- ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్



**హైదరాబాద్:,మనసాక్షి:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం



న్యూఢిల్లీ: దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ– చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

హైదరాబాద్:తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు–మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ–మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే

సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని–ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు–ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు– తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.



# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ..!

**- మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి**

**వేములపల్లి, సెప్టెంబర్ 25, మన సాక్షి:**

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రావులపెంట గ్రామంలో ఐదవ రోజు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మ పేర్చి రామ రామ ఉయ్యాలో... బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాల అనే పాటలతో మహిళలు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బతుకమ్మ అంటే మహిళల పండగ అన్నారు. తొమ్మిది రోజుల పాటు ఎంతో వైభవంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారని తెలిపారు. అనంతరం బతుకమ్మలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువత పాల్గొన్నారు.

# ముగ్గురు బాలికలపై అత్యాచారం



హైదరాబాద్: అసలు పరిచయమే లేని ముగ్గురు బాలికలను ప్రేమిస్తున్నామని మాయమాటలు చెప్పి.. వారిపై అత్యాచారానికి పాల్పడ్డారు ముగ్గురు యువకులు. బాలికలను హైదరాబాద్ నగరం నుంచి యాదగిరి గుట్టకు తీసుకెళ్లి అక్కడ ఓ లాడ్జ్‌లో అత్యాచారం చేశారు. హైదరాబాద్ అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై అత్యాచారం జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇక మరికొన్ని వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు. వారి దగ్గరికి వెళ్లి మాట కలిపాడు. తియ్యని మాటలు మాట్లాడుతూ.. ప్రేమిస్తున్నట్లు–చెప్పాడు. ఆ లోపు మరో ఇద్దరు స్నేహితులను పిలిపించాడు. మాటల్లో పెట్టి ముగ్గురి బాలికలను యాదగిరి గుట్టకు తీసుకెళ్లారు. అక్కడ ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి మైనర్లపై యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి వారిని హైదరాబాద్ నగరంలో వదిలిపెట్టారు. ఇంటికి చేరుకున్న బాలికలను ఎక్కడికెళ్లారని వారి తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన ఘోరాన్ని చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికలకు కౌన్సిలింగ్ చేసి, అత్యాచారం జరిగినట్టు– పోలీసులు నిర్ధారించారు. అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు(19), షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ(22), పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్(21) గా పోలీసులు గుర్తించారు.

# బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

అమరావతి:వైకాపా నేత జగన్.. ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. వైకాపా నేతలు ఇటీవల చేస్తున్న 'రప్పా రప్పా' డైలాగులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్టీఆర్ హయాం నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని స్పీకర్ అన్నారు. వైకాపా సభ్యులు సభకు రాకుండానే ప్రశ్నలు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గౌతు లచ్చన్న పార్టీ తరఫున 64 మంది ఎన్నికైతే ప్రతిపక్ష హోదా ఇచ్చారని.. అయితే సభ్యులు కొందరు పార్టీ మారిన నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష హోదాను స్వయంగా వదులుకున్నారని గుర్తు చేశారు. జగన్ మాత్రం సంఖ్యాబలం లేకున్నా ప్రతిపక్ష హోదా అడగటమేంటని ప్రశ్నించారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలు కోస్తాం... రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.... ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరాగాంధీ వంటి మహానాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు– ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు.

# శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు



నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

న్యూఢిలీ: బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు.

# ఉద్యోగుల సమస్యలపై మండలిలో వాడీవేడీ చర్చ

అమరావతి:పీఆర్సీ పునర్నిర్మాణం, బకాయిల చెల్లింపు అంశాలపై ఏపీ శాసనమండలిలో వాడీవేడిగా చర్చ సాగింది. వైకాపా ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిచ్చారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మునూ వైకాపా ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్లు– తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను , ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు– ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు.

ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటు–న్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు.

# ప్రజల భద్రతకు అడుగడుగునా సీసీ కెమెరాల నిఘా




ఎస్పీ శరత్ చంద్ర పవార్,ఏఎస్పి మౌనిక

**?దేవరకొండ సెప్టెంబర్ 25,మన సాక్షి:**

దేవరకొండ ప్రజల భద్రతను పటిష్టం చేయడానికి పోలీస్ శాఖ మరో కీలక ముందడుగు వేసింది. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా దేవరకొండ పోలీస్ స్టేషన్లో అధునాతన సాంకేతికతతో కూడిన కమాండ్ కంట్రోల్ రూమ్ను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ రూమ్‌లో పట్టణంలో ఏర్పాటు చేసిన దాదాపు 100 సీసీటీవీ కెమెరాలను అనుసంధానించారు.?స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్,?జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్, ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, ఆర్డీఓ రమణా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ వంటి ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది సిబ్బందితో సమానం అని అన్నారు. నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం అని చెప్పారు. దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు ఇతర నేరాలకు పాల్పడిన వారిని త్వరగా గుర్తించి పట్టుకోవడంలో ఈ సాంకేతికత ఎంతగానో సహాయపడుతుందని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం దేవరకొండ ప్రజల భద్రతేనని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రతి ఇంటిలో, వ్యాపార సముదాయాల్లో, కాలనీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలా చేయడం వల్ల నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ కృషికి సహకరించినందుకు ఎమ్మెల్యే బాలు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ?ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు పోలీసులకు ఒక శక్తివంతమైన సాధనమని నేరగాళ్లను గుర్తించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ మాదిరిగానే దేవరకొండలోనూ ఈ వ్యవస్థ పని చేస్తుందని ఆయన వివరించారు. భవిష్యత్తులో దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన వెల్లడించారు.?ఈ కార్యక్రమంలో దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి, మల్లేపల్లి సీఐ నవీన్, దేవరకొండ ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి, ఎస్సైలు నారాయణ రెడ్డి, మౌనిక, సాకలమ్మతో పాటు పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సాయంత్రం సంధ్యవేళ ఇంద్రధనస్సు కనువిందు



**రామసముద్రం,సెప్టెంబర్ 25,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలలోని పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డి పల్లె గ్రామం నుండి గురువారం సాయంత్రం మబ్బులు కమ్మిన ఆకాశంలో ఇంద్రధనస్సు కనువిందు చేసింది. కొద్ది రోజులుగా ఓవైపు భానుడు సెగలు పుట్టిస్తుండగా.. మరోవైపు వరుణదేవుడు తేలిక పాటి వర్షాన్ని కురిపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురు వారం ఆకాశంలో రంగురంగుల ఇంద్రధనస్సు దర్శనమిచ్చింది. ఈ చిత్రం చూపరులను కట్టిపడేసింది.

## మద్యం దుకాణాల నిర్వహణకు రిజర్వేషన్ల ఎంపిక

**కామారెడ్డి సెప్టెంబర్ 25,మన సాక్షి:**



తెలంగాణ నూతన మద్యం పాలసీ (2025-27 )లో భాగంగా కామారెడ్డి జిల్లాలో 49 మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, ఎస్టీ మరియు బిసి గౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు, గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని, మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆధ్వర్యంలో, వీడియో గ్రఫీ ,మధ్య జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ, ఎస్టీ అభివృద్ధి శాఖ మరియు బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో, డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 49 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 5 ఎస్సీ సామాజిక వర్గానికి, 2 ఎస్టీ సామజిక వర్గానికి మరియు 7 బిసి గౌడ కులాలకు లాటరీ ద్వారా మద్యం షాపులను ఎంపిక చేసి, వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు ,నివేదికను పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్,జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంత రావు, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్, జిల్లా ఎస్టీ అభివృద్ధి అధికారి సతీష్ మరియు ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాప్ ల నోటిపీకేషన్ రిజర్వేషన్ కేటాయింపులు..!




**సూర్యాపేట సెప్టెంబర్ 25,మన సాక్షి:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2025-27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిపీకేషన్ రిజర్వేషన్ కేటాయింపులు పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని తన ఛాంబర్ లో సూర్యాపేట జిల్లాలో ఉన్న (93) వైన్ షాప్ లకు సంబందించిన రిజర్వేషన్ కేటాయింపుల కై శుక్రవారం జారీ చేయనున్న నోటిఫికేషన్ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామా రావు,జిల్లా అబ్కారీ అధికారి లక్ష్మా నాయక్, ఎస్ టి వెల్ఫేర్ అధికారి శంకర్, ఎస్ సి వెల్ఫేర్ అధికారి దయానంద రాణి, బి సి వెల్ఫేర్ అధికారి నరసింహారావు లతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్ టి లకు ( 3 షాపులు ), ఎస్ సి లకు ( 10 షాపులు ), గౌడ్స్ కు ( 27 షాపులు ) తక్కిన 53 షాపులు ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరి కి కేటాయించినట్లు తెలిపారు. 93 నెంబర్లు బాక్స్ లో వేసి లాటరీ పద్దతిలో కేటాయించడం జరిగిందని, ఎస్ టి లకు షాపు నెంబర్లు 34,85,02, కేటాయించటం జరిగిందని,ఎస్ సి లకు షాప్ నెంబర్లు 72,10,39,61,16,50, 73,28,22,81 లు కేటాయించటం జరిగిందని,గౌడ వర్గానికి 80,24, 57,52,23,41, 47,19,76,04,51,18,25,77,26,89,08,44,36,07,88,49,06,60,32,43,40 షాపుల నెంబర్లు లాటరీ పద్దతిలో కేటాయించినట్లు తెలిపారు. షాపుల కేటాయింపు ప్రక్రియమొత్తం వీడియో రికార్డింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశం లో అబ్కారీ సి ఐ లు మల్లయ్య, నాగార్జున రెడ్డి, శంకర్, రజిత, అధికారులు సిబ్బంది తదితరులు హాజరైనారు.

## డీఎస్పీ ఉద్యోగం సాధించిన జిన్నాయిచింత యువకుడు..!

**గుర్రంపోడు,సెప్టెంబర్ 25, మన సాక్షి:**



గుర్రంపోడు మండలం జిన్నాయిచింత గ్రామానికి చెందిన ముసుకు శ్రీకాంత్ తాజాగా విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో డీఎస్పీ ఉద్యోగం సాధించాడు. పంచాయి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగం చేస్తూనే , కష్టపడి ఈ ఉద్యోగాన్ని సాధించాడు. అతనికి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు శు భాకాంక్షలు తెలియజేశారు

## శ్రీవీరాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు

**రామసముద్రం,సెప్టెంబర్ 25,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామం తిరుమలరెడ్డిపల్లె లో కొలువైన ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో దసరా సందర్భంగా ఆలయ అర్చకులు వి. కె రాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు,అర్చనలు,తమలపాకుల తోరణం, పలు రకాలు పుష్పాలు తో శ్రీ వీరాంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అనంతరం మహా మంగళహారతి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. స్వామివారిని శకుంతలమ్మ, కళావతమ్మ,విశ్రాంతి ఉద్యోగి రవీంద్రనాథ్ రెడ్డి, వెంకరత్నమ్మ దంపతులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు వి కే రాజు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామిదర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడు మధుసూదన్ రెడ్డి, సునీత దంపతులు అన్న ప్రసాదాలు వితరణ చేశారు.

## వైన్ షాపుల నోటిఫికేషన్ రిజర్వేషన్ కేటాయింపులు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, సెప్టెంబర్ 25, మన సాక్షి:**



2025-27 సంవత్సరానికి సంబంధించి వైన్ షాప్ ల నోటిపీకేషన్ రిజర్వేషన్ కేటాయింపులు లాటరీ ద్వారా పారదర్శకంగా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో నల్గొండ జిల్లాలోని (154 ) వైన్ షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు నిర్వహించారు. వీటికి శు క్రవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మొత్తం 154 షాపుల కు గాను గౌడ వర్గానికి 34,ఎస్ సి లకు 14,ఎస్ టి లకు 4 షాపులను లాటరీ ద్వారా కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. తక్కినవి ఓపెన్ ఫర్ ఆల్ కేటగిరీ లో కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లా ఎక్సైజ్ సుపరింటిండెంట్ సంతోష్, బి సి సంక్షేమ అధికారి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శశికళ ,గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు ఈ లాటరీ కార్యక్రమానికి హాజరయ్యారు.

## నాలగవరోజు శాకాంబరి దేవిగా దివ్య దర్శనం

**రామసముద్రం,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో దేవినవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు గురువారం శాకాంబరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తరించారు. మూడవ రోజు నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారిని చక్కగా పలు రకాల పుష్పాలతో అలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి భక్తాదులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.గ్రామంలోని భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని వారు తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నఅర్చకులు కులశేఖర్ బటర్, మల్లిఖార్జున స్వామి, అనిల్ స్వామి, వి. కే. రాజు, శంకర స్వామి,శ్రీనివాస్ ఆచార్, బాబుస్వామి, గ్రామ పెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పోతంగల్‌లో సద్దుల బతుకమ్మ వేడుకలు



**కోటగిరి, సెప్టెంబర్ 25,మన సాక్షి :**

పోతంగల్ మండల కేంద్రం లోని పాత పోతంగల్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించరు. మహిళలందరూ బతుకమ్మలను బంతిపూలు, తంగేడు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ సాయంత్రం ఆటపాటలతో సందడిగా గడిపారు. మహిళలంతా ఒక్క చోట చేరి ఆటపాట, కోలాటలతో ప్రధాన కూడలిలా వద్ద ఆడిపాడుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండగ ప్రత్యేకగా నిలుస్తుందని అన్నారు. రంగురంగుల పూలతో పూజించే పండగ బతుకమ్మ పండగ అని అన్నారు. అనంతరం స్థానిక చెరువు దగ్గరికి వెళ్లి చెరువులో వదిలిపెట్టారు. మహిళలందరూ ఒకే చోట కూర్చొని ఒకరిని ఒకరు కబుర్లు చెబుతూ వారు తీసుకొచ్చిన తినుబండారాలను తింటూ , ఒకరికొకరు పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమ%శీ%లో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జల్సా సీరతున్ నబీ,సామూహిక వివాహాల కార్యక్రమానికి ఏర్పాట్లు

**దేవరకొండ,సెప్టెంబర్ 25,మన సాక్షి :**



నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణంలో అక్టోబర్ 5న ఆదివారం రోజున జల్సా సీరతున్ నబీ మరియు సామూహిక వివాహాల కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఈద్గా కమిటీ, మదర్స మిస్బ ఉల్ ఉలుమ్,ఇస్లాహే ముఅష్ రా కమిటీలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి అనుమతి కోరుతూ బందోబస్తు ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ ఆయా కమిటీల ప్రతినిధులు స్థానిక పోలీసు ఉన్నత అధికారులను కలిశారు.? గురువారం నాడు కమిటీ సభ్యులు దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్పీ పి. మౌనిక మరియు ఎస్ హెచ్ఓ పి. వెంకట్ రెడ్డిలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఆఖ్సా మస్జీద్లో జరగనున్న ఈ కార్యక్రమానికి ప్రముఖ మత పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. దాదాపు మూడు వేల మంది ప్రజలు ఈ జల్సాకు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.?ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటి సామూహిక వివాహాలు. ఈ జల్సాలో పలు జంటలకు వివాహాలు జరిపించనున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువతకు ఇది ఒక గొప్ప సహాయం. అంతే కాకుండా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.?ఈ వినతిపత్రం సమర్పణలో ఈద్గా కమిటీ ప్రధాన కార్యదర్శి యండి. ఇలియాస్ పటేల్, ఇస్లాహే ముఅష్ రా కమిటీ అధ్యక్షులు యండి. ఖాజా మొయినోద్దీన్, మరియు మహ్మద్ షబ్బీర్, ఎస్.కె. ఇల్యాస్ బాబా, మహ్మద్ అతీఖ్, మహ్మద్ జాఫర్ ఖాన్, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఏ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందాలన్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చల్లారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి
రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్దాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి.

# శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో భక్తి శ్రద్ధలు పెంపొందించాలి

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 25 మనసాక్షి :-**



శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకుని ప్రజల్లో భక్తిని పెంపొందించేలా నిర్వహించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం కోరారు. గురువారం నారాయణపేట పట్టణంలోని ఎస్ ఎస్ కే సమాజ్ మడి ఈశ్వర్ మందిర్ లో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ఎస్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడు తు ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. ఆదర్శంగా నిలుస్తు భక్తిని పెంపొందించాలని సూచించా రు. ఈ సందర్భంగా ఎస్పి ని ఎస్ ఎస్ కే సమాజ్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్పి ప్రారంబించారు. ఈకార్యక్రమంలో ఎస్ ఎస్ కే.సమాజ్ సి ఎం సి సభ్యులు నందు నామాజీ, వినోద్ చౌద్రి,ప్రకాష్,స్థానిక సభ్యులుతిర్మల్,సుభాష్,విజయ్ నామాజీ ,బాల్ రాజ్, రమేష్,శంకర్, సచిన్ తది తరులు పాల్గొన్నారు.

# ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**నాచారం, సెప్టెంబర్ 25,మన సాక్షి:**




ఉస్మానియా యూనివర్సిటీ లోని నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష అభ్యర్థి ఖాదీర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. ఈనెల 27న ఓయూ లో నాన్ టీచింగ్ ఉద్యోగుల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓయూలోని నాన్ టీచింగ్ ఫంక్షన్ హాల్లో ఎన్జీవోస్ అసోసియేషన్ మేనిఫెస్టో రిలీజ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు తమ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్ష అభ్యర్థి ఖదీర్ ఖాన్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ మాట్లాడుతూ ఓయూ లోని నాన్ టీచింగ్ ఉద్యోగులు హెల్త్ కార్డులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ ప్యానెల్ ను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే హెల్త్ కార్డు సమస్యతోపాటు, సిపిఎస్, ఓపిఎస్ పెన్షన్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వైస్ ప్రెసిడెంట్ గా సుధీర్ కుమార్, జనరల్ సెక్రటరీగా వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మల్లేష్, సెక్రటరీలుగా వసీం నరసింహ సుధాకర్, ట్రెజరర్ నర్సింగ్ రావు లను గెలిపించాలని కోరారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**

చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఉప కమిషనర్ శశిరేఖ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,ఇంజినీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ తో చర్చించారు. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి విభాగం అధికారులు ఈఈ ఇంద్రబాయి, డీఈ శ్రీదేవి, డీఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్ రెడ్డి, ఏఈ సంతోష్, ఏఈ మన్యం టౌన్ ప్లానింగ్ ఏసిపి నాగిరెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

**భీంగల్, సెప్టెంబర్ 25,మన సాక్షి**



భీంగల్ మండలంలోని కప్పల వాగు వద్ద గత కురిసిన భారీ వర్షాలకు భీంగల్ నుండి ఆర్మూర్ వెళ్లే రోడ్డు ధ్వంసం అయ్యింది. దీంతో బడా భీంగల్ చెంగల్ గోన్ గోపుల సికింద్రా పూర్ వెళ్లే జనాలకు వాహన దారులకు విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారు. గత 25 రోజుల క్రితం వరదతో డ్యామేజ్ అయిన ఈ రోడ్ ని ఎవ్వరు కూడా మరమ్మతులు చేపిస్తా లేరని జనాలు మండిపడుతున్నారు గత కొద్ది రోజుల క్రితం అధికార పార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ వచ్చి ఈ రోడ్లను పరిశీలించారు కానీ ఎవరు కూడా సరైన హామీ ఇయ్యలేకపోయారు. తట్టెడు మట్టి తీసి రొడ్డున్ బాగు చేయించలేక పోయారు అని ప్రజలు వాపోతున్నారు. కనీసం ఎమర్జెన్సీ ఆర్మూర్ హాస్పిటల్ కి వెళ్లాం అన్నా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వచ్చింది బైక్ వెళ్ళడానికి కూడా సరైన ఏర్పాట్లు చేయలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికీ పది రోజుల నుండి ప్రజలు విద్యార్థులు రైతులు ఇబ్బందులకు గురై అయితున్నారు కానీ రోడ్డు పనులను ఎవరు కూడా పట్టించుకోలేని పాపాన లేదు ఇప్పటికైనా అధికారులు స్పందిం చి దీని పై దృష్టి పెట్టి త్వరలో కప్పల వాగు బ్రిడ్జి నిర్మాణ పనులను నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ముంపు ప్రాంతాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**మేడ్చల్,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



వర్షాకాలంలో ముంపు ప్రాంతాల నివారణకు చర్యలు తీసుకోవాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో ఇటీవల ముంపుకు గురైన ప్రాంతాలను ఆమె జిహెచ్ఎంసి, హైడ్రా, జలమండలి అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలలో పేరుకుపోయిన షెల్ట్ ను తొలగించి వర్షపు నీటిని సజావుగా సాగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ దివ్య జ్యోతి, నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, సిద్ధిరాములు, కృష్ణ గౌడ్, మర్రి శీను, నరహరి, నందు, శెంకర్, శ్రీను, నర్సింగ్ రావు, హబీబ్, మధు, విజయ్, టీ పాయింట్ వెంకటేష్, భాను, లక్ష్మణ్ చారి, కటిక సాయి తదితరులు ఉన్నారు.

# యూరియా గోస..బస్తాల కోసం బారులు

**చివ్వెంల,సెప్టెంబర్ 25,మన సాక్షి:**




అధికారులు దగ్గరుండి మరి యూరియా టోకెళ్లను దళారులకు అప్పగించిన సంఘటన గురువారం చివ్వెంల మండలం వి కే పహాడ్ లో చోటుచేసుకుంది. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం... వ్యవసాయ, సింగిల్ విండో అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా గత మూడు రోజులుగా వట్టి ఖమ్మం పహాడ్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో యూరియా బస్తాల పంపిణీ కొనసాగుతుంది. బుధవారం సాయంత్రం ఒక లోడ్ యూరియా రాగా కొంత మొత్తాన్ని రైతులకు ఇచ్చిన అధికారులు గురువారం ఉదయం నుండి అక్రమాలకు తెరలేపారు. ఇప్పటివరకు ఏడులోడ్ల యూరియాకి సంబంధించి టోకెన్లు పంపిణీ చేసిన ఏ ఈ ఓ ను కాదని మండల వ్యవసాయ అధికారి తనకు అనుకూలంగా ఉన్న ఏఈఓ ను తీసుకొచ్చి నేరుగా దళారులకు టోకెన్లు పంపిణీ చేశారు. గురువారం పిఎసిఎస్ కార్యాలయం ముందు కుడకుడ క్లస్టర్ ఏ ఈ ఓ టోకెన్ లను పట్టుకొని తన వద్ద టోకెన్లు ఉన్నాయని ఏవో ఎవరికి ఇవ్వమంటే వారికి ఇస్తానని సుమారు 60,70 పైగా టోకెన్లు పంపిణీ చేసినట్లు రైతులు తెలిపారు. దీంతో అక్కడికి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు చేరుకోగా వారికి ఒక్కొక్కరికి పది బ్యాగులు చొప్పున టోకెన్ లు ఇచ్చారు. అర్హులైన రైతులు ఒక యూరియా కట్ట టోకెన్ ఇవ్వమని ఎంత బతిలాడిన ఇవ్వకపోవును స్థానిక పోలీసులతో రైతులను అక్కడ నుంచి బయటకు వెళ్లగొట్టించారు. మండలంలో యూరియా సక్రమంగా సరఫరా కాకపోవడానికి ఏవో, పిఎసిఎస్ సీఈవోలు కారణమని మొదటి నుంచి ఆరోపణలు వెలుబడుతున్న ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో గురువారం ఇద్దరూ అధికారుల సూచనల మేరకు చిరు ఉద్యోగులు టోకెన్ ల పంపిణీ అస్తవ్యస్తంగా చేశారు. ఇందులో భాగంగా వట్టి ఖమ్మం పహాడ్ పిఎసిఎస్ కార్యాలయంలో వరుసగా మూడో రోజు రైతులకు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది

# బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకోవాలి

**కామారెడ్డి సెప్టెంబర్ 25,మన సాక్షి:**



బతుకమ్మ పండుగ మహిళా సోదరీ మణులకు, అతిపెద్ద పండగ అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ న్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ,లతో కలిసి మహిళలతో బతుకమ్మ ఆడి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ,అంటేనే మహిళలకు ఒక ప్రత్యేక అనుభూతి అని అన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు , అన్ని పండుగలలో పెద్ద పండుగ అని, బతుకమ్మ పండుగ ఆడడానికి మహిళలు ఎంతో ఉత్సాహాన్ని చూపి, ఎంతో సంతోషంగా, ఆనందంగా జరుపుకుంటారని అన్నారు. జిల్లాలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించాలనే, రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతిరోజు కలెక్టరేట్ లో బతుకమ్మ

ఉత్సవాల నిర్వహించడంతో పాటు, జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ,ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు సంతోషంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరింటిండెంట్ హనుమంతరావు హనుమంతరావు, ఎక్సైజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మహిళా ఉద్యోగులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, టీఎన్జీవో ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభావంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**అమ్మవారికి 108 రకాల నైవేధ్యాలు**

**భీంగల్,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామంలో దుర్గా భవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 108 రకాల నైవేద్యలు అమ్మవారికి సమర్పించారు. ఐదు సంవత్సరాలనుండి అమ్మవారిని ప్రతిష్టాపిస్తున్నామని తెలియజేసారు. గురువారం రోజు నాటికి నాలుగు రోజులు కావడంతో అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రొద్దున పూజకు వచ్చే భక్తులు అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించుకున్నారు. అమ్మవారిని ప్రతిష్టించడం ఆనందదాయకమని ఈ సంవత్సరాలు వర్షాలు కూడా మంచిగా కురిసాయని పాడి పంటలతో పిల్లాపాపలతో అందరూ బాగుండాలని అమ్మవారి దీవెనలు అందరికీ ఉండాలని ఆలయ పూజారి జంగం లింగప్రసాద్ అన్నారు. నవ దుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమర్చన %ఁ% అమ్మవారి సేవలో అలాగే అమ్మవారి శోభయాత్రలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసారని కమిటీ సభ్యులు తెలియజేసారు. మేము దేవి స్థాపించిన నాటి నుండి భక్తులు దేవత దగ్గరికి వచ్చి భక్తి శ్రద్ధలతో పాల్గొంటూనే తమ కోరికలు తీర్చాలని అమ్మవారిని కోరుకోవడం. ఈ సంవత్సరం కోరిన కోరిక తిరిగి వచ్చే సంవత్సరానికి నెరవేరడంతో తమ యొక్క మొక్కుకున్న కట్నకానుకలు అమ్మవారికి సమర్పించుకోవడం చాలా ఆనందంగా ఉందని అంతేకాకుండా గత ఐదు సంవత్సరాల నుండి నవరాత్రులో భాగంగా అన్న సత్రాన్ని కూడా నిర్వహిస్తున్నామని అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని దుర్గ భవానీ ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేసారు.

# పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25, మన సాక్షి:**



మండలంలోని అవంతిపురం గ్రామంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జన్మదిన సంద ర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగిరెడ్డి వారి చిత్రపటానికి పూలమాలతో అభిషేకం చేశారు. మండల అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పులి విద్యాసాగర్,నరేంద్ర మోడీ అమ్మ పేరు మీద మొక్కలు నాటి సమీపంలోని దేవాలయాన్ని శుభ్రం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మహేశ్వరం యాదమ్మ,బూతు అధ్యక్షురాలు బొట్టుపల్లి భాగ్యలక్ష్మి మండల ప్రధాన కార్యదర్శిలు తేజావత్ ప్రసాద్, పల్లా శ్రీను,మండల ఉపాధ్యక్షురాలు మంద కవిత,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంతటి వెంకన్న,మంచుకొండ లక్ష్మీనారాయణ, ఆవిరెళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



చందానగర్ సర్కిల్ పరిధిలో డిప్యూటీ కమిషనర్ డి. శశిరేఖ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం చందానగర్ గంగారాం బేబీ పౌండ్ దగ్గర ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీక. ఈ ఉత్సవాల ద్వారా మహిళల ఐక్యత, సాంప్రదాయ విలువలు, సాంస్కృతిక వారసత్వం తరతరాలకు చేరవేయబడతాయి. ప్రభుత్వం మద్దతుతో ప్రతి సంవత్సరం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనందదాయకం. మహిళల ప్రతిభను వెలికి తీసే వేదికలుగా కూడా ఈ ఉత్సవాలు నిలుస్తున్నాయి అని పేర్కొన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ఈ వేడుకల్లో ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి,నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓ వెంకటేష్,నరేందర్ బల్లా, నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దు..!

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 25, మన సాక్షి:**

ఎవరి జనాభా దామాషా ప్రకారం వారు రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు 60 శాతం జనాభా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటే కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని అలా అడ్డుకోవాలని చూస్తే వారిపై భౌతిక దాడులు చేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హెచ్చరించారు. ఈ రోజు దేశంలో ఎవరి జనాభా దామాషా ప్రకారం వారు రిజర్వేషన్లు అనుభవిస్తున్నారని కేవలం బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు అందని ద్రాక్షగా మారాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పిస్తామని అనగానే కొందరు రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టుకు పోవడం సిగ్గుచేటని అన్నారు. రిజర్వేషన్లు అనేవి మా హక్కు అని మా నోటి కాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని అన్నారు. అగ్రవర్ణాల వారు ఈడబ్ల్యూఎస్ పేరుతో వారి జనాభా దామాషా ప్రకారం10 శాతం రిజర్వేషన్లు తీసుకుంటున్నప్పుడు మా జనాభా తమాషా ప్రకారం మాకు రిజర్వేషన్లు కల్పిస్తే మీకు కలిగే నష్టమేమిటో చెప్పాలన్నారు.

# కందుకూరు 3వ మహాసభకు తరలిరావాలి

**ఆమనగల్లు,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



కందుకూరు మండలంలో శుక్రవారము పెద్ద ఎత్తున జరగనున్న రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్ 3వ మహా సభలను విజయ వంతం చేయాలని ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షులు ధర్వుల శంకర్ పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలో గురువారము ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ సారథ్యంలో జిల్లాలోని పాత్రికేయులు కలిసి కట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ఆమనగల్లు బ్లాక్ పరిధిలోని 4 మండలాల నుంచి పాత్రికేయులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆరోగ్య కార్డులు ప్లాట్లు గుర్తింపు కార్డులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. పాత్రికేయులు అందరూ తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ నెల 26వ శుక్రవారం ఉదయం 10 గంటలకు కందుకూరు లో జరిగే జిల్లా మూడవ మహాసభలు విజయ వంతం చేసేందుకు ప్రతి పాత్రికేయుడు ముందుకు రావాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ సేవలు చిరస్మరణీయం

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ గల కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చేసిన పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, పార్టీ రాజకీయ సిద్ధాంతం ఏకాత్మతా మానవతా వాదాన్ని రూపొందించడంలో, పార్టీని దేశమంతటా విస్తరించడంలో ఆయన చేసిన కృషి ఎన్నటికీ మర్చిపోలేనిది. అట్టడుగున పడివున్న మానవుడు ఐహిక సుఖంతో వర్ధిల్లి, ఆధ్యాత్మిక దృష్టితో మానవసేవ చేయడమే సరైన జీవిత విధానమని అందులో వాదించాడు. ఇది భారతదేశం ఒక స్వతంత్ర, స్వాలంబన దేశంగా ఉండటమే ప్రధాన ఉద్దేశ్యం. వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సోషలిజం, కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారత దేశం ఆధారపడ కూడదని పేర్కొన్నాడు. తాను ప్రవచించిన, నిర్దేశించిన మార్గం అంత్యోదయతో ప్రభుత్వ ఫలాలు అట్టడుగు వర్గానికి చెందిన అత్యంత చివరి వ్యక్తి వరకు చేరుకోవాలన్న దృఢ సంకల్పం బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో సమర్ధవంతంగా కొనసాగుతుందన్న విశ్వాసం సమాజంలో కనిపిస్తుంది. అన్ని అన్నారు. పండిట్ దీన్ దయాల్ జీ స్ఫూర్తితో సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు భారతదేశాన్ని ప్రపంచంలోనే పరమ వైభవ స్థితిలో ఉంచేందుకు భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో విశేష కృషి భవిష్యత్తులో నిర్మాణం అవుతూనే ఉంటుంది. ఈ కార్యక్రమం గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు సంజీవ, నరసింహ రాజు, బాలకృష్ణ, సురేందర్, బబ్లూ సింగ్ ,శేఖర్, సుబ్రమణ్యం, శ్యామ్ యాదవ్, గోపాల్ విశాల్ సింగ్,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



**భీంగల్, సెప్టెంబర్ 25,మన సాక్షి:**

ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రేడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వేల్పూర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా, అలాగే నిజామాబాద్ జిల్లాలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంట చేతికొచ్చిందని.. దాదాపు 60 శాతం పంట కోతలు పూర్తయ్యాయన్నారు. ఆరుగాలం శ్రమించి సాగుచేసిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తక్కువ ధరకు వ్యాపారులకు అమ్మి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు కోసిన పంటను నిల్వ చేసే పరిస్థితి లేదన్నారు. దీంతో ఇదే అదనుగా ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులను మోసం చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్లో అన్ని పంటలను మెరుగైన మద్దతు ధర ఇస్తామని చెప్పిన హామీ అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రూ. 2,800ల కు మక్కలు కొనుగోలు చేయాలన్నారు. అలాగే సోయా కూడా చేతికొస్తున్న తరుణంలో ప్రభుత్వం ఇప్పటినుంచే కార్యాచరణ ప్రారంభించాలని కోరారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**కొల్చారం, సెప్టెంబర్ 25,మన సాక్షి:**




గ్రామాలలో ప్రజలకు సాధారణ వసతులు కల్పించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మండల కేంద్రమైన కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో వీధి దీపాలు, చెత్త, డ్రైనేజీల సమస్యలు ఉండకుండా చూడాలన్నారు. మంచినీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. వర్షాలు నేపథ్యంలో చెరువు కుంటలు, రోడ్లు, కల్వర్టులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాల సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాలలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయాలన్నారు. వర్షాలకు శిథిలమైన ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థితిగతులపై ఆరా తీశారు. పలువురు పంచాయతీ సెక్రటరీలు స్వంత ఖర్చులతో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఒక్కో సెక్రటరీ సుమారు నాలుగు ఐదు లక్షలు వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే వారిని అభినందించి వారి పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఈవో రాధా కిషన్, తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో రఫీకున్నిస, ఎంఈఓ సత్యనారాయణ, విద్యుత్ ఏఈ హైమద్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్,ఆర్ ఐ ప్రభాకర్, ఎంపీ ఓ కృష్ణవేణి,మండల వ్యవసాయ అధికారి శ్వేతా, ఏఈఓ లు రాజశేఖర్ గౌడ్, రోజా, నిరోషా, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు ప్రశాంత్, విట్టల్, అంజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా వైన్స్ షాపుల రిజర్వేషన్ కేటాయింపు



**పెద్దపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**

లాటరీ పద్దతి ద్వారా జిల్లాలో వైన్స్ షాపు రిజర్వేషన్ కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్స్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టరేట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 74 ఏ4 వైన్స్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.మద్యం షాపులు కేటాయించే సమయంలో గౌడ కులస్థులకు 15 శాతం ఎస్సీలకు 10 శాతం ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు కేటాయించిందని తెలిపారు. జిల్లాలో గౌడ కులస్థులకు షాపు నెం. లను, ఎస్సీలకు షాపు నెం. లను లాటరీ ద్వారా కలెక్టర్ ఎంపిక చేసారు జిల్లాలో మిగిలిన 53 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.డిసెంబర్ 1,2025 నుంచి నవంబర్ 30,2027 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని, ప్రతి షాపు కు రూ.3 లక్షల నాన్ %-% రిఫండబుల్ దరఖాస్తు రుసుముతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వికరణ మొదలైన అంశాల షెడ్యూల్ ను అబ్కారీ శాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అభ్కారీ శాఖ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి మండల రవీందర్, ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# జిల్లా కలెక్టర్‌ని మర్యాద కలిసిన ఆర్టీసీ డిపో మేనేజర్



**కామారెడ్డి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**

కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ గా ,దినేష్ నియామకమై బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను, మర్యాద పూర్వకంగా కలిసి, పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ.... ఆర్టీసీ బస్సులు నిర్ణీత సమయానికి , ప్రయాణికులను గమ్యానికి చేర్చేలా , ప్రణాళిక బద్ధంగా బస్సులను నడిపించాలని. విద్యార్థులకు, మహిళలకు, ఇతర సాధారణ ప్రయాణికుల ప్రయాణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆర్టిసి డిఎం దినేష్ కు సూచించారు.

# నేటిగాయకులకు స్ఫూర్తి ఎస్పి బాలు



**నారాయణపేట టౌన్,సెప్టెంబర్ 25, మన సాక్షి :-**

నేటి గాయకులకు స్ఫూర్తి దాయకం ఎస్పి బాలు అని 18 బాషల్లో 45వేలకు పైగా గీతాలను ఆలపించి పాడుతా తీయగా కార్యక్రమాన్ని తన భుజస్కాందాలపై వేసుకొని ఎందరో చిన్నారుల్లో దాగి ఉన్నా కళలను వెలికి తీసి ప్రోత్సహించిన మహోన్నత గాయకుడని అయన మరణం కళాకారులకుతీరని లోటని ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం బాలకేంద్రంలో ఎస్పి బాలు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్పీ బాలు వర్ధంతి సందర్బంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ఆత్మ శాంతికి 2నింషాలు మౌనం పాటించి బాలు పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సంగ నర్సింహులు వసంత్ కుమార్ అథ్లెటిక్స్ కోచ్ హారిక తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలు

**వెల్దండ, సెప్టెంబర్ 25,మన సాక్షి:**



వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్ పేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ ఏర్పాటు చేసిన పూజ,అన్నదాన కార్యక్రమానికి వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాణావత్ .శంకర్ నాయక్, లాల్ నాయక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ

**వెల్దండ, సెప్టెంబర్ 25,మన సాక్షి:**



వెల్దండ మండల పరిధిలో ప్రస్తుతం క్షయ వ్యాధికి మందులు వాడుతున్న బాధితులకు న్యూట్రిషన్ కిట్ల ను గురువారం ఎస్.బి. ఐ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ సింధు మెడికల్ ఆఫీసర్, క్లస్టర్ సి హెచ్ ఓ శ్రీనివాస్ , స్టేట్ కో ఆర్డినేటర్ హనుమంతు, సాజిద్ అలీ, గౌరీ కుమార్,మధుసూదన్ రెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సింధు మాట్లాడుతూ టిబి వ్యాధిని సకాలంలో గుర్తించి మందులు వాడితే పూర్తిగా నయమయ్యే జబ్బు అని, ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే మందులతో పాటు ఎస్.బి.ఐ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేసిన పోషకాహార కిట్స్ టీబి పేషెంట్స్ కు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ ఎస్బిఐ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాలు ఉపాధ్యాయ జయంతి

**చింతపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పండిత్ దీన్ దయాల్ ఆశయాల స్ఫూర్తి తో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపిరాష్ట్ర నాయకులు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకత్మత మానవతావాదం ప్రవచించిన ప్రపంచానికి తెలిసిన వ్యక్తి దీన్ దయల్ ఉపాధ్యాయ అని అన్నారు. సమాజంలో అసమానతలు రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని ప్రవచించిన నవభారత రూపశిల్పి అని కొనియాడారు. సాధారణ జీవితం గొప్పగా ఆలోచించడం అనేదానికి ప్రత్యక్షంగా జీవించిన మానవతా మూర్తి దీన్ దయల్ ఉపాధ్యాయ అని ఆ మహనీయుని జయంతిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ జిల్లా నాయకులు కుక్కుడపు రామకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్ మండల ఉపాధ్యక్షులు కొడదల శ్రీనివాస్, ఎర్ర వెంకటయ్య తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నాచారం, సెప్టెంబర్ 25,మన సాక్షి:**



ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సాంస్కృతి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటల్లో మునిగితేలారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ మంగు నాయక్ లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ను కళాశాలలో జరపడం వల్ల విద్యార్థులక సాంప్రదాయాలను తెలిసేటట్టు చేయడం జరిగిందన్నారు. పూలను దైవంగా పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రచారం చేయాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25జ్మన సాక్షి:**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రచారం చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ సూచించారు. మండల కేంద్రంలో గురువారం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పండిట్ దీనదయాళ్ జీవితం నేటి తరం కు ఆదర్శమని అన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఆయన మార్గం అనుసరణీయం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ ని అన్ని స్థానాలలో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికులా పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటర్ల ను కలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, భువనాసి దుర్గారావు, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, షేక్ షరుద్దీన్, బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందరావు,సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన గోపి, వెంకటరమణ, కొండా హర్ష, పిట్టల సూరిబాబు, గడ్డం వెంకటేశ్వర్లు, పుట్టా సత్యనారాయణ, నాగరాజు, వీరు నాయక్, మన్నె రాధాకృష్ణ, నరసింహారావు, మల్లిఖార్జున్, కొండలు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని ఆయుధాల తనిఖీ

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 25, మన సాక్షి :**



వార్షిక తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ డిజిపి ఆఫీస్ నుండి వచ్చిన డిఎస్పి శ్రీనివాసరావు గురువారం నారాయణపేట పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని ఆయుధాలను తనిఖీ చేశారు. అంతకుముందు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను డీఎస్పీ శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిశారు. అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్ తో కలిసి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని వివిధ రకాల ఆయుధాలను, వాటి పనితీరు, పోలీస్ సిబ్బంది వద్ద ఉన్న అన్ని ఆయుధాల పరిస్థితి, మెయింటెనెన్స్ బుల్లెట్ల నిల్వ రికార్డులు తదితర అంశాలను డిఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.

అత్యవసర పరిస్థితులలో తక్షణం వినియోగానికి ఆయుధాలు సజావుగా ఉండేలా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా తమ ఆయుధాలను తనిఖీ చేసుకోవాలని, పరిశుభ్రంగా మంచి కండిషన్ లో ఉంచుకోవాలని డిఎస్పీ సూచించారు. ఈ తనిఖీల్లో ఆర్.ఐ నరసింహ, ఆర్ఎస్ఐ లు శివశంకర్, శిరీష, కృష్ణ చైతన్య, ఏ ఆర్ ఎస్ ఐ లు నరేందర్ గౌడ్, యాదయ్య, పోలీసు సిబంది పాల్గొన్నారు.

# రైతులకు నూతన సాగు పద్ధతి పై అవగాహన



**నిజామాబాద్,సెప్టెంబర్:25,మన సాక్షి**

నిజామాబాద్ జిల్లా సాలూర గ్రామంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తడి-పొడి విధానం ద్వారా నీటి యాజమాన్యం, నేరుగా వరి విత్తడం, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం వంటి పద్ధతులను వివరించారు. నూతన సాగు పద్ధతులను అనుసరించడం వలన పెట్టుబడి తగ్గడమే కాకుండా, కూలీల ఖర్చు సుమారు ఎనిమిది వేల రూపాయల వరకూ ఆదా అవుతుందని, సాగు సమయం తగ్గిపోతుందని పేర్కొన్నారు.అలాగే నీటి వినియోగాన్ని నియంత్రించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, చీడపీడల నివారణ సులభతరం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతు బంధువులు, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ కెవికె ఇందుధర్ రెడ్డి, ఏవో శ్వేత,ఏ ఈ ఓ అపర్ణ, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ నుంచి వీరాస్వామి, గణేష్ సాగర్, ఫణీంద్ర , మహేష్ పాల్గొన్నారు.

## సురేష్ పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళులు

**అడవిదేవులపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



మండలంలోని జిలకర కుంట తండాకు చెందిన కొర్ర సురేష్ అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు స్కైలాబ్ నాయక్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలు నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాస్,కొర్ర అశోక్,కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీగా మండల వాసి ఎంపిక..!

**అనంతగిరి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**



రాష్ట్రంలో 562 మంది గ్రూప్-1 అభ్యర్థుల ఫలితాలను బుధవారం అర్ధరాత్రి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్ఎస్సి) విడుదల చేసింది. అభ్యర్థులు ఎంపిక అయిన పోస్టుల ప్రాధాన్యత, ప్రధాన పరీక్షలో వచ్చిన మార్కులు, రిజర్వేషన్, రోస్టర్ ఆధారంగా మొత్తం 563 పోస్టుల్లో 562 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేసినట్లు టీజీపీఎస్ఎస్సి చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.ఫలితాల్లో సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, వాయిల సింగారం గ్రామానికి చెందిన చట్టు అచ్చయ్య సీతమ్మల కుమార్తె చట్టు భవాని డీఎస్పీగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆమె ఆర్.బి. ఏఈ గా మేడ్చల్ మల్కాజిగిరిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగాన్ని కొనసాగిస్తూ భవాని గ్రూప్-1 కోసం ప్రిపేర్ అయ్యారు. డీఎస్పీగా ఎంపిక కావడంతో వాయిల సింగారం గ్రామంలోని ప్రజలందరూ భవాని కి అభినందనలు తెలిపారు. సోషల్ మీడియా వేదికలో కూడా పలువురు శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుతున్నారు.

## మెగా డీఎస్సీ నియామకపత్రాలు అందజేత

**మదనపల్లె టౌన్, సెప్టెంబర్ 25, మన సాక్షి :**




మెగా డీఎస్సీ2025 విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లు డీఎస్సీ నియామకపత్రాలు అందజేశారు. డీఎస్సీ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం అమరావతి వెలగపూడిలోని సచివాలయం సమీపంలోని ఏర్పాటుచేసిన వేదికపై 15,941 మంది మెగా డీఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన మెగా డీఎస్సీ విజేతలకు ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన ఎమ్మెల్యేలతోనూ నియామక పత్రాలు అందించారు. అందులో భాగంగా మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించిన మెగా డీఎస్సీ విజేతలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా నియామక పత్రాలు అందించారు. ఉపాధ్యాయ పోటీపరీక్షల్లో ప్రతిభ కనపరిచి విజేతలుగా నిలిచి ఉద్యోగం సాధించినందుకు అభినందనలు తెలిపారు. పేదరికం లేని సమాజం విద్యతోనే సాధ్యమని, అందులో టీచర్లదే కీలకపాత్ర అన్నారు. పిల్లల మనోభావాల మేరకు ఉపాధ్యాయులు విద్యను బోధిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన మొదటి, అధికారంలోకి రాగానే పెట్టిన మొదటి సంతకం హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిలబెట్టుకున్నారన్నారు.

## ఆదర్శ పురుషుల్లో దీన్ దయాల్ ఒకరు

**సూర్యాపేట రూరల్,సెప్టెంబర్ 25, మన సాక్షి:**



ప్రతి మానవుడి శరీరం,మనస్సు, తెలివితేటలు,ఆత్మ యొక్క ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే సమగ్ర మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని దీన్ దయాళ్ ఉపాధ్యాయ రూపొందించారని,అదే బిజెపి సిద్ధాంతంగా ఉందని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పు శ్రీనివాస్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రామారం గ్రామంలో పండిట్ దీన్ దయాల్ జయంతిని 4 వార్డ్ బూత్ అధ్యక్షులు ముక్కమల యల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు పండిట్ దీన్ దయాల్ ఏకాత్మత గొప్ప మానవతావాది అని అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మొండికత్తి మండల ఉపాధ్యక్షులు తాండ అంజయ్య , మండల కార్యదర్శి పల్స శ్రీనివాస్ గౌడ్, మండల సీనియర్ నాయకులు కొలిశెట్టి రుక్మారావు , రామారం గ్రామ మాజీ సర్పంచ్ పేరెల్లి శ్రీ రాములు , మట్టపల్లి సైదులు మాజీ 4.వ వార్డ్ మెంబర్ , బోడ కొండయ్య కాటి సైదులు, ముఖముల కృష్ణయ్య, కాటి కురువేరి, నల్లబోతు నాగరాజు, పల్స సతీష్, పల్స నరేష్, బోలగోని కోటేష్, రావుల మహేష్,బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ అవినీతిని ప్రజలకు వివరించాలి

**సూర్యాపేట రూరల్,సెప్టెంబర్ 25, మన సాక్షి**



పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేసిన అవినీతి ప్రజలకు వివరించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని రాయినిగూడెం గ్రామంలో లబ్ధిదారులు మద్ది నాగరాజు మౌనిక ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ పాలనలో పేదలు మరింత పేదలుగా ధనవంతులు మరింత ధనవంతులుగా తయారయ్యారన్నారు .బలహీనవర్గాల ప్రజలను కెసిఆర్ పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సారథ్యంలో సూర్యాపేట అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజకవర్గాన్ని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అవినీతిమయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులు పార్టీలు మారిన కార్యకర్తలు నికార్సుగా ఉండి పార్టీ అభ్యర్థిని గెలిపించిన ఘనత రాయిని గూడెంకు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, పందిరి మల్లేష్, ఎల్గురి వెంకటేశం, ఎల్గురి వీరయ్య,ఎలగబోయిన మధు, కొప్పుల రాంరెడ్డి, చింత జానకి విల్సన్, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

**నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 25, మన సాక్షి :**




రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించిన అధికారులను జిల్లా ప్రధాన ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ప్రశంసించారు.నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం కోర్టు హాల్ లో జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్ లో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశింషి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడారు. రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. డిసెంబర్13న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 13 న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించి మొత్తం 5581కేసులు డిస్పోసల్ చేసి నారాయణపేట జిల్లా 12వ స్థానంలో ఉన్నామని అన్నారు. ఈ ర్యాంకు రావడానికి కృషిచేసిన పోలీసులు అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్ లను అభినందించారు. జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు యధావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఏజెండా లోని అంశాలను క్రిమినల్ కాంపౌండ్డబుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఈ పి. కేసులను, ఎన్ ఐ ఆక్ట్ పెండింగ్ లో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న ప్రతి ఒక్క కేసు ఈ లోక్ అదాలత్ లో డిస్పోసల్ చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. హైకోర్ట్ జడ్జి ఆదేశానుసారం జైలు లో ఉన్న ఖైదీల కేసులను డిస్పోసల్ చెయ్యాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. డి.ఎస్.పి లింగయ్య మాట్లాడుతూ ఈనెల 13న జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో పోలీసులందరూ ఏ విధంగా సహకరించి కేసులను పరిష్కరించారో అదేవిధంగా డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ఉపయోగించుకొని రాజి మార్గం ద్వారా కేసులని పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సెక్రటరీ డిఎల్ఎస్ఎ వింధ్య నాయక్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి. మనోజ్, డి.ఎస్.పి. లింగయ్య, ఆర్డీవో రామచందర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యం పై మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టేక్మాల్,సెప్టెంబర్ 25,మన సాక్షి:-**



వైద్య శిబిరాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం టేక్మాల్ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్ కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి ఆస్పత్రి సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోస%శీ% స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సీ.హెచ్.సీలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య శిబిరంలో పిల్లల వైద్య నిపుణులు, ఇతర స్పెషలిస్టు డాక్టర్లు అందుబాటులో ఉన్నారా అని పరిశీలించారు. ఈ శిబిరంలో పిల్లల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సేవలు అందించడం జరుగుతోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ శిబిరాలను పిల్లలు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. శిబిరాల గురించి ముందుగానే అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. మొబిలైజేషన్ ద్వారా లబ్ధిదారులను గుర్తించి, ప్రత్యేక వైద్యులు పాల్గొనే ఈ శిబిరాలకు తరలించాలని అన్నారు. లబ్ధిదారులకు ప్రత్యేక వైద్య నిపుణుల సేవల గురించి వివరించి వారి అవసరానికి అనుగుణంగా మొబిలైజ్ చేయాలన్నారు. మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అవసరం ఉన్న వారిని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు. అనంతరం మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని పరిశీలించి పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికల తయారుచేసిన సందర్భంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. మెరుగైన వసతులు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించే దిశగా ముందుకు పోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేత

**అనంతగిరి,సెప్టెంబర్ 26,మన సాక్షి:**

మండల పరిధిలోని మొగలాయికోట గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొత్తపల్లి డానియల్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజాము మృతి చెందాడు.కాగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లింగా రాఘవరెడ్డి తన లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ద్వారా డానియల్ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా లింగ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి మాట్లాడుతూ పార్టీ సీనియర్ నాయకుడుగా డానియల్ పార్టీకి సేవలు చేస్తూ తుది స్వసవరకు పార్టీలోనే కొనసాగాడన్నారు.గ్రామంలో సింగల్ విండో డైరెక్టర్ మంచి గుర్తింపు పొందారన్నారు.పేద కుటుంబాలకు, గ్రామ సేవకి జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తులకు లింగా కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ భరోసాగా ఉంటుందని అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రామసముద్రం,సెప్టెంబర్ 25,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం వ్యాప్తంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మదనపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాదరం మండలం ఏ ఈ మస్తాన్ వల్లి తెలిపారు. ఉదయం 8గంటల నుండి 12గంటల వరకు సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు. మండల సబ్ స్టేషన్ లో మర్మత్తు పనులు చేయడం తో ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

## ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు



**నేలకొండపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి:**

మండలం లోని వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం గౌరిదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు దంపతులు పూజలో పాల్గొన్నారు. కమిటి సభ్యులు వెన్నబోయిన కృష్ణారావు, నంబూరి రమేష్, వడ్డెబోయిన నాగబాబు, ముద్రబోయిన నాగబ్రహ్మం, కాళంగి అశోక్, గోగుల వెంకటేష్, కోసూరి ఉపేందర్. లింగం మహేష్. బోయిన కిరణ్, బోయిన " నాగరాణి. కోసూరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేటను స్వచ్ఛ పట్టణంగా ఉంచడంలో సహకరించాలి

**నారాయణపేట టౌన్,సెప్టెంబర్ 25, మన సాక్షి :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం స్వచ్ఛత హీ సేవా - 2025 లో భాగంగా నారాయణ పేట పట్టణంలో గల వివేకానంద పార్క్ లో గురువారం ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాథ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పార్క్ లో చుట్టూ ఉన్న పరిసరాలలో ఉన్న చెత్తను స్థానిక మార్నింగ్ వాకర్స్, మున్సిపల్ కార్మికులతో కలిసి శుభ్రపరిచారు. తదనంతరం మున్సిపల్ కమిషనర్ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ ప్రజలు అందరూ సంవత్సరంలో 100 గంటలు అనగా రోజుకు రెండు గంటలు స్వచ్ఛందంగా పరిసరాలు శుభ్రపరుచుటకు ముందుకు రావాలని అన్నారు. నారాయణ పేట పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా ఉంచడంలో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 ,మన సాక్షి:**



సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరంలాంటిదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 62 మంది కి రూ.20 లక్షల 23 వేల 500 విలువైన చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవతో అనేక మందికి సీఎంఆర్ఎఫ్ ని మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఖమూరి రమేష్, నంబూరి రామారావు,గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్, కొమ్మినేని విజయబాబు,బాలాజీ, కోటేశ్వర రావు,జైరు లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కందాళ విస్తృత పర్యటన

**నేలకొండపల్లి,సెప్టెంబర్ 25,మన సాక్షి :**



పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి గురువారం మండలం లో విస్తృతంగా పర్యటించారు. కోరట్లగూడెంలో గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మనోజ్, ప్రసాద్ ల కుటుంబాలను పరామర్శించారు. చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గువ్వలగూడెం లో ఇటీవల మృతి చెందిన గొగినేని పుల్లయ్య, నర్సయ్య ల కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. శాఖమూరి సతీష్, మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, కొండా కనకప్రసాద్, కోటారి ప్రసాద్, చావా వంశీ, మాదాసు ఆదాం .బచ్చలకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.